తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు అడ్వర్టైజ్మెంట్స్ మరియు వార్తల కోసం

సంప్రదించండి: 9100900931



TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 190 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | ఆదివారం 15 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-




రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు

## కాంగ్రెస్ ప్రయత్నించింది

» రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకే కాంగ్రెస్ ప్రయత్నించిందని విమర్శ

» మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందన్న ప్రధాని

» ఈ దేశాన్ని ఒక కుటుంబం 55 ఏళ్లు పాలించిందన్న మోదీ »»4లో

» ఆ కుటుంబం రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు ప్రయత్నించిందని విమర్శ

## 'ఇబ్బందులు రాకుండా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ

# ఆ నియామకాల్లో మాదిగలకు ప్రాధాన్యం'

- గ్లోబల్ మాదిగ డే - 2024లో పాల్గొన్న సీఎం
- ఇబ్బందులు రాకుండా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ
- ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పులో కీలక పాత్ర పోషించామన్న రేవంత్ రెడ్డి
- రాజకీయ,అధికార నియామకాల్లో మాదిగలకు ప్రాధాన్యమిస్తున్నామన్న సీఎం



**శాసనసభ / హైదరాబాద్ :** ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ అనుకూలమని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. చేవెళ్ల డిక్లరేషన్ ద్వారా ఎస్సీ వర్గీకరణపై పార్టీ వైఖరి ఖర్గే తెలిపారన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పునకు తమ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన గ్లోబల్ మాదిగ డే - 2024 కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ,వారం రోజుల్లో ఎస్సీ వర్గీకరణపై షమీమ్ అక్తర్ కమిషన్ నివేదిక వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ చేస్తామని పేర్కొన్నారు. రాజకీయ, అధికార నియామకాల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. చరిత్రలో తొలిసారి ఓయూ వీసీగా మాదిగను నియమించామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.

మిగతా »»4లో

## త్వరలో 6వేల పోస్టులతో మరో

# మెగా డీఎస్సీ



» ఈరోజు రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్న భట్టి విక్రమార్క

» దీనిలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలకు వెళ్లిన భట్టి

» రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూను ప్రారంభించిన డిప్యూటీ సీఎం

**శాసనసభ / హైదరాబాద్ :** నిరుద్యోగులకు తెలంగాణ డిప్యూటీ సీఎం,మంత్రి మల్లు భట్టి విక్రమార్క తీపి కబురు చెప్పారు. త్వరలోనే 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ వేస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈరోజు రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం..గురుకుల విద్యార్థులకు శాపం

» ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంపై ఉన్న ధ్యాస, కనీసం జిల్లాలో ఉన్న పిల్లల భవిష్యత్తుపై లేదా?

» అనారోగ్యం పాలై విద్యార్థిని హరీశ్‌రావు పరామర్శించారు.

» ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు.

మిగతా »»4లో



## ఢిల్లీ నేరాలకూ రాజధానిగా మారింది: అమిత్ షాకు కేజ్రీవాల్ లేఖ



» డ్రగ్స్ నేరాలు 350 శాతం పెరిగాయని ఆందోళన »»4లో

» మహిళలపై నేరాలు, హత్యల్లో ఢిల్లీదే మొదటి స్థానమని వ్యాఖ్య

» నేరాల కారణంగా రేప్ క్యాపిటల్, క్రైమ్ క్యాపిటల్ అంటున్నారన్న కేజ్రీవాల్

## మోదీ ప్రసంగం..వరుసగా రెండు గణితం క్లాసులు విన్నట్లుంది



**ఢిల్లీ / శాసనసభ :** లోక్‌సభలో ప్రధాని మోదీ ప్రసంగంపై వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. మోదీ సుదీర్ఘ ప్రసంగం చాలా బోరింగ్‌గా, వరుసగా రెండు గణితం క్లాసులు విన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు.ప్రధాని చేసిన 11 తీర్మానాలు ఒట్టి బూటకమని, భాజపా ప్రభుత్వంలో అసలు అవినీతే జరగకపోతే.. అదానీ అంశంపై చర్చించేందుకు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. పార్లమెంట్ ఆవరణలో మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం ఇచ్చారు.

మిగతా »»4లో

## ఎట్లుండె తెలంగాణ..ఎట్లాయె తెలంగాణ.. గురుకులాల పరిస్థితిపై కేటీఆర్

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటు చేసుకుని ఒకరిద్దరూ ప్రాణాలు కోల్పోగా,పలువురు ఆస్పత్రుల పాలయ్యారు. అంతేకాకుండా పాముకాట్లకు గురై చనిపోయారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ.. గురుకులాల బాట పట్టింది. బీఆర్ఎస్ గురుకుల బాటతో కాంగ్రెస్ సర్కార్‌లో ఎట్టకేలకు చలనం వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు.



మిగతా »»4లో

## మహిళ చనిపోతే అరెస్ట్ చేయవద్దా?

### అల్లు అర్జున్‌పై మాకు ఎలాంటి కక్ష లేదు..



» చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న మహేశ్ కుమార్ గౌడ్


» ఏ నటుడిపై కాంగ్రెస్ పార్టీకి కోపం లేదన్న టీపీసీసీ చీఫ్

» బీజేపీ నేతలు తమకు ఆపాదిస్తున్నారన్న మహేశ్ కుమార్ గౌడ్ మిగతా »»4లో

## ఈనెల 16న లోక్‌సభ ముందుకు

# వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లు

**ఢిల్లీ / శాసనసభ :** దేశంలో జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులకు గురువారం కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. కాగా ఈనెల 16న లోక్‌సభ ముందుకు వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లు రానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి ఎన్నికల బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేలా రాజ్యాంగ సవరణ బిల్లుకు ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంతో అధికార భాజపా 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అనే కీలక ప్రణాళిక అమలుదిశగా ముందడుగు వేసింది. మూడు కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన చట్టాలను రాజ్యాంగ సవరణ బిల్లుతో అనుసంధానించేందుకు, చట్టాలను సవరించడానికి ఒక సాధారణ బిల్లుతో సహా రెండు ముసాయిదా చట్టాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన ఇటీవల సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన రెండు బిల్లుల్లో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు కాగా.. మరొకటి సాధారణ బిల్లు. మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లోని (పుదుచ్చేరి, ఢిల్లీ, జమ్మూకశ్మీర్) అసెంబ్లీలకు సంబంధించిన



చట్టాలను సవరించేందుకు సాధారణ బిల్లును తీసుకొస్తున్నారు. క్యాబినెట్ ఎజెండాలో ఈ బిల్లులు లేకపోయినా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాల పట్టుపట్టడంతో ఇవి ఆమోదం పొందాయని అధికారిక వర్గాలు వెల్లడించాయి. అయితే రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మద్దతు అవసరం. ఎన్డీయేకు అంత బలం లేదు. దీంతో ఇండియా కూటమిలోని కొన్ని పార్టీల మద్దతు తీసుకోవాల్సి ఉంటుంది. ఇది ఎలా సాధ్యమనేది బిల్లు ప్రవేశపెట్టినప్పుడు తేలుతుంది. 542 మంది సభ్యులు ఉన్న లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది మద్దతుంది. ఇండియా కూటమికి 235 మంది సభ్యులున్నారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 361 మంది సభ్యుల మద్దతు అవసరం. ఈ కమిటీ ద్వారానే రాష్ట్రాల స్పీకర్లతో సంప్రదింపులు జరపాలని భావిస్తోంది.

## స్ఫూర్తి

ఉయ్యాలాజంపాలాఊగాలాసెందురుడా
అమ్మచెప్పేమాటలను ఇనుకోవాలసెందురుడా

కొమ్మలకోయిలగూటిలోగువ్వవునాయిసిన్నిసెందురుడా
నెమలిఆటల పైరగాలిపాటవునాయిసిన్నిసెందురుడా

సిటీపొట్టి పలుకులతోటి నాయిసిన్ని సెందురుడా
సిన్నిసిన్నిఅడుగులువేస్తుబడికిసాగాలిసెందురుడా

సంచి ముందర పెట్టుకోని నాయిసిన్ని సెందురుడా
పలకపైబలపంతోరాయాలనాయిసిన్నిసెందురుడా

సారుచెప్పినపాఠంవింటూనాయిసిన్నిసెందుడా
సదువులసారంఒంటబట్టరనాయిసిన్నిసెందురుడా

లేగదూడలగంతులువేయానాయిసిన్ని సెందురుడా
జింకపిల్లలపరుగులుతీయానాయిసిన్నిసెందురుడా

పెద్దలసుద్దులువినుకోవాలనాయిసిన్నిసెందురుడా
బుద్ధితోశ్రద్ధగచదవాలిరానాయిసిన్ని సెందురుదా

అమ్మనాన్నఆశలునువ్వేనాయిసిన్నిసెందురుడా
తెలంగాణకుతేజంనువ్వేనాయిసిన్నిసెందురుడా

సుట్టూసీకటిపరుసుకున్నాసుక్కాలల్లసెందురుడా
నెలవంకలాపొడవాలిరానాయిసిన్నిసెందురుడా

- భూతంముత్యాలురచయిత

## 'ఎక్స్'లో స్పందించేవారు..

# గతంలో ఎందుకని

# గురుకులాల్లో తిరగలేదు?

**శాసనసభ / హైదరాబాద్ :** గడచిన పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన పార్టీ నాయకులకు కనీస చిత్తశుద్ధి లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. గురుకులాలపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. షేక్‌పేట్‌లోని గురుకుల పాఠశాలను సందర్శించిన మంత్రి.. కలెక్టర్ అనుదీప్‌తో కలిసి కామన్ డైట్ మెనూను ప్రారంభించారు.

మిగతా »»4లో



# గురుకులాలను క్షేత్రస్థాయిలో బలోపేతం దిశగా సర్కారు చర్యలు







**డైట్, కాస్మోటిక్ చార్జీలు 40 శాతం పెంచిన ప్రభుత్వం**
**విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి**
**ప్రిన్సిపల్ సెక్రెటరీ మహేష్ దత్**
**విద్యార్థులతో కలిసి భోజనం, మాట ముచ్చట**

**యాచారం శాసన సభ న్యూస్ ( డిసెంబర్ 14):** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో యాచారం మండలంలో మహాత్మా జ్యోతి రావు పూలే సంక్షేమ గురుకుల పాఠశాల ఇబ్రహీంపట్నం, కర్తాల్ , పంచాయతీ రాజ్ సెక్రటరీ మహేష్ దత్, గ్రామీణ అభివృద్ధి శాఖ లోకేష్ కుమార్ శనివారం సందర్శించారు. గురుకుల పాఠశాలలో వంటగదిని, క్లాస్ రూములను, భోజనాలను పరిశీలించారు. విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం మెస్ చార్జీలు పెంచినట్లు విద్యార్థి తల్లిదండ్రులకు, విద్యార్థులకు తెలిపారు. గతంలో 5 నుండి 7 ఏడు వరకు 950 రూపాయలు, 40 శాతం పెంచడంతో 1330 రు, 8 నుండి 10 వరకు గతంలో 1500 రూపాయలు, ప్రస్తుతం మేస్చార్జిల్ పెంచగా 2100 రు. పెంచినట్లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. మిస్ ఛార్జీలు పెంచడంతో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని హాస్టల్ ప్రిన్సిపాల్ కు, సిబ్బందికి సూచించారు. విద్యార్థుల పట్ల మెనూ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థులతో కలిసి భోజనాలు అధికారులు చేశారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. గురుకులాలను క్షేత్రస్థాయిలో బలోపేతంపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. విద్యతోపాటు క్రీడలను ఆడించాలని అన్నారు. ఆటలు పాటలు ఆడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్, మోహన్, జిల్లా సంక్షేమ అధికారి సంధ్యారాణి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేందర్ రెడ్డి, ఎంపీ ఓ శ్రీలత, తహసిల్దార్ అయ్యప్ప,ఆర్ ఐ రామకృష్ణ,మురళి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ నరసింహారావు, హాస్టల్ ప్రిన్సిపల్ సోనీ కుమారి, వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర అసిస్టెంట్ ఇంజనీర్ సుభాష్, విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ
## కార్మిక సమస్యలు పరిష్కరించాలి

**పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి వినతి పత్రం అందజేత**
**యూనియన్ నాయకులు గ్యారా పాండు, పెండ్యాల బ్రహ్మయ్య**



**యాచారం శాసన సభ న్యూస్ (డిసెంబర్ 14) :** తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు, జిల్లా ఉపాధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య, పోచమోని కృష్ణ, మండల కన్వీనర్ చందు నాయక్, డిమాండ్ చేశారు. శనివారం యాచారం మండల కేంద్రానికి పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, మహేష్ దత్, అభివృద్ధి శాఖ లోకేష్ కుమార్ కు గ్రామపంచాయతీ కార్మికులు నాయకులు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని వారి దృష్టికి తీసుకొచ్చారు. కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈనెల 17న చలో ఇంద్ర పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, కారోబార్ శరణం, ప్రవీణ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 32 వ జూనియర్ నేషనల్ ఫినిషింగ్
## చాంపియన్షిప్ పోటీల్లో సత్తా చాటిన షేక్ నజియా




**చండూర్ డిసెంబర్ 14 (శాసనసభ న్యూస్):** ఇటీవల మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో, తేదీ. 2.12.2024 నుండి తేదీ. 5.12.2024 వరకు, జరిగిన, 32వ జూనియర్ నేషనల్ ఫినిషింగ్ చాంపియన్షిప్ టోర్నమెంట్లో, చండూరు మండలం బంగారిగడ్డ గ్రామానికి చెందిన షేక్ నజియా, జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలలో ఫైనల్ కు చేరి, మంచి ప్రతిభ కనబరిచి, సిల్వర్ మెడల్‌ని,రెండవ బహుమతిని సాధించడం జరిగింది.ఈ కార్యక్రమం లో చండూరు ఫినిషింగ్ - అకాడమీ వ్యవస్థాపకులు. ఎం.డి.రహమత్ గారు, సిల్వర్ పతాకాన్ని సాధించిన క్రీడాకారుని నాజియాకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.అలాగే ఎం.డి.రహమత్ మాట్లాడుతూ గ్రామీణలో ఉన్న క్రీడాకారులు ఎంతో నైపుణ్యం కలిగి ఉన్న, వారికి ప్రభుత్వాల నుంచి గాని, ఇతర ప్రైవేటు సంస్థల నుండి నుండి గాని, ఇలాంటి ప్రోత్సాహాలు లేక నిరుత్సాహంగా ఉన్నారు. అందులో భాగంగా షేక్ నజియా ఒకరు. ఈమె పలు అంతర్జాతీయ,జాతీయ,రాష్ట్ర స్థాయిలలో బంగారు,వెండి,పథకాలు సాధించినప్పటికీ, ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రోత్సాహం లేక నిరుత్సాహ పడుతున్నారు. ఇక నుండి నైనా ప్రభుత్వాలు,గ్రామీణలలో ఉన్న క్రీడాకారులను, ప్రోత్సహిస్తే, జిల్లాకు,రాష్ట్రానికి దేశానికి,పేరు తెస్తారని,చండూరు ఫినిషింగ్ - అకాడమీ వ్యవస్థాపకులు.ఎం.డి రహమత్ తెలిపారు.సెల్ నెంబర్.9505510020

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా
## నిర్వహించాలి - జెర్రిపోతుల ధనంజయ



**చండూర్ డిసెంబర్ 14 (శాసనసభ న్యూస్) :** ఇందిరమ్మ ఇండ్ల సర్వే రాజకీయాలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించి నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ అన్నారు. శనివారం రోజున చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు వస్తాయని ఎంతోమంది నిరుపేదలు ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఇండ్లు ఇవ్వకపోవడంతో గత పాలక ప్రభుత్వం ఓటమి పాలయ్యారని ఆయన అన్నారు. ఎంతోమంది పేదలు, నిరుపేదలు ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడ్డారని, ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వమే ఇంటి స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్లు ఇస్తామని మొబైల్ యాప్ ద్వారా సర్వే చేసి ఇస్తామని ప్రభుత్వం చెప్పడంతో ప్రజలు ఇంటి వద్దనే ఉండి అధికారులు ఎప్పుడు వస్తారని ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. సర్వేకు అధికారులు వచ్చినప్పటికీ నెట్ వర్క్ రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రేషన్ కార్డు లేని వారికి కుటుంబంలో ఉన్న రేషన్ కార్డు ఆధారం చేసి లబ్ధిదారుడుగా ఎంపిక చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, సిపిఎం నాయకులు ఈరటి వెంకటయ్య, స్వామి, అంజయ్య, గుయ్యని పండు, లక్ష్మమ్మ, నరసింహ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘట్టుపాల్ కేంద్రంలో కె.జి.వి.వి.
## పాఠశాలలో కలర్స్ డే సంబరాలు





**చండూర్ డిసెంబర్ 14 (శాసనసభ న్యూస్) :** ఘట్టుపాల్ మండల కేంద్రంలో కాలురాం ఘుర్కా విద్యాదాయిని విద్యాలయం పాఠశాల లోని తేదీ 14-12-2024 శనివారం రోజు కలర్స్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సీనియర్ రిసోర్స్ పర్సన్ సరోజా, పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రత్యేకంగా సమావేశమై తమ అభిప్రాయాలను, సూచనలను పంచుకొని తదుపరి కార్యాచరణను రూపొందించుకున్నారు.

# రాంజోల్ సంక్షేమ వసతి గృహంలో డైట్,
## కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం

**- ప్రారంభించిన రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, జిల్లా జడ్పీ సీఈవో జానకి రెడ్డి.**





**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 14** సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జహీరాబాద్ టౌన్ రంజోల్ గ్రామంలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ,సంగారెడ్డి జిల్లా జడ్పీ సిఇఓ జానకిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వసతి గృహ పరిసర ప్రాంతాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేస్తూ, భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు, ప్రతిరోజు విద్యార్థులకు విద్య ఎలా అందిస్తున్నారో తెలుసుకుని అనంతరం సమావేశంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీడీవో,జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అన్నదాన కార్యక్రమం



**చండూర్ డిసెంబర్ 14 (శాసనసభ న్యూస్) :** గద్దర్ అవార్డు గ్రహీత న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శివలీల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారుగడ్డ పత్తి మిల్లు దగ్గర నివాసం ఉండి పనిచేసుకుంటూ ఉంటున్న కార్మికులకు చండూరు మండలం గీతా విద్యాలయం కరస్పాండెంట్ పోలోజు నరసింహ చారి సహకారంతో వారికి బిర్యానీ ప్యాకెట్లు అందించడం జరిగింది.ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు,పెళ్లిరోజులకు తమ వంతుగా ఆకలి అని అన్నవారికి అన్నదానాలు చేయాలని శివలీల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలోజు కిరణ్ రాజు,ఆర్ఎంపీ డాక్టర్ షేక్ సలీం పాల్గొన్నారు.

# ఘట్టుపాల్ ఎస్.టి. హాస్టల్ లో డైట్ &
## కాస్మాటిక్ మెనూ ప్రారంభించిన - ఎమ్ ఆర్ ఓ




**చండూర్ డిసెంబర్ 14 (శాసనసభ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డైట్ చార్జీలు 40% & కాస్మాటిక్ చార్జీలు 200% పెంచిన నేపథ్యంలో ఘట్టుపాల్ మండలంలోని ఎస్.టి. హాస్టల్ కి శనివారం రోజున ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్ ఆర్ ఓ హాస్టల్ సందర్శించి, డైట్ &కాస్మెటిక్ మెనూ ను ప్రారంభించారు. ఎమ్ ఆర్ ఓ రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ చార్జీలు & కాస్మాటిక్ చార్జీలు పెంచక దాదాపు 16 సంవత్సరాలు అవుతుందని, కావున విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, రాష్ట్రంలో అక్కడక్కడా పుడ్ పాయిజన్ జరుగుతుందని ఆయన చెప్పారు. పుడ్ పాయిజన్ జరగకుండా ఉండాలంటే తాజా కూరగాయలు వాడడం మంచిదని సూచించారు. అలాగే హాస్టల్ వార్డెన్, సిబ్బంది భోజనం చేసిన తరువాత విద్యార్థులకు భోజనం పెట్టాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు అన్నం వడించి, వారితో, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఆంజనేయులు, ఘట్టుపాల్ సెక్రటరీ షఫీ, తేరట్ పల్లి సెక్రటరీ శివ, ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయులు మారేష్, రఫీ, సుధీర్, శ్రవణ్, విజయ్, శ్రీనివాస్, సుధాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

**- సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి.**




**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 14 :** జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామానికి చెందిన చాకలి.పెంటన్న, డిడ్గి గ్రామానికి చెందిన అనిత లకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి.ఈకార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్,సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి,మాజీ వైస్ ఎం.పి.పి.వి.రాములు,మాజీ సోసైటి చైర్మన్ ధనసిరి మల్లారెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పి.నాగిరెడ్డి,న్యాల్కల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్,ఇమామ్ పటేల్, జహంగీర్,మోతిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన
## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి శాసనసభ న్యూస్ డిసెంబర్ 14 :** హైద్రాబాద్ లోని శంషాబాద్ KLCC కన్వెన్షన్ హాల్ లో దూదిపాల రాధిక - శ్రీనివాస్ రెడ్డి గారి కుమార్తె వివాహ మహెూత్సవ వేడుకల్లో పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ,యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ
తెలుగు దినపత్రిక
ఆదివారం 15 డిసెంబర్ - 2024

## డైట్ చార్జీలు పెంచామంటూ సంక్షేమ హాస్టళ్లలో భోజనం చేసిన ప్రజా ప్రతినిధులు బిగత పది నెలల మెస్ బకాయిలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కి చెప్పాలని SFI డిమాండ్.



**కొండమల్లేపల్లి శాసనసభ న్యూస్ డిసెంబర్ 14 :**

**SFI నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్**

కొండమల్లేపల్లి. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ శనివారం మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే సంక్షేమ హాస్టల్లో గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోమెస్ చార్జీలు పెంచిన అని చెప్పి అన్ని సంక్షేమ హాస్టల్లో గురుకులాలలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రజా ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులతో భోజనాలు చేసిన ప్రజా ప్రతినిధులకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ సూటి ప్రశ్న వేయడం జరుగుతుంది. గొర్రె తోక బెత్తడు అన్నట్టు పేద మధ్యతరగతి విద్యార్థుల మెస్ చార్జీలు పెంచామంటూ పండగ చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఈరోజు సంక్షేమ హాస్టల్లో మీరు తిన్న భోజనం కూడా వసతి గృహ అధికారులు అప్పులు తీసుకొచ్చి పెట్టినదే అన్న సంగతి మర్చిపోకుండా గుర్తుంచుకొని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి గత మార్చి నుండి ప్రస్తుత డిసెంబర్ వరకు సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ ఛార్జీలు విడుదల కాకుండా పేద మధ్యతరగతి విద్యార్థులు కడుపునిండా భోజనం ఏ విధంగా చేస్తారో సమాధానం చెప్పాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తా ఉంది హాస్టల్లో భోజనం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు స్పెషల్ ఆఫీసర్లు తక్షణమే ప్రభుత్వం దృష్టికి సంక్షేమ హాస్టల్ లో గురుకులాల్లో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాలపై మరియు బకాయిలో ఉన్న మెస్ కాస్మోటిక్స్ ఛార్జీల విడుదలపై మరియు వసతి గృహాల్లో గురుకుల పాఠశాలలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఉంటే పేద మధ్యతరగతి విద్యార్థులు చలికి వణికి పోతా ఉంటే కలికి తట్టుకునే దుప్పట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నామని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతోంది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెనూ రెగ్యులర్గా అమలయ్యే విధంగా విద్యార్థులకు అందే విధంగా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని దేవుడు విరమించిన పూజారి కరుణించలేదన్న రీతులో వసతి గృహాల్లో అధికారులు వ్యవహరిస్తే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆందోళన హెచ్చరించారు.గత కొన్ని సంవత్సరాలుగా శిధిలావస్థలో ఉన్న సంక్షేమ హాస్టల్ లో గురుకులాలకు తక్షణమే సొంత భవనాలు కేటాయించాలని విద్యారంగానికి 30% నిధులు కేటాయించి విద్యారంగాన్ని సంక్షేమ హాస్టల్లో వసతి గృహాలను గురుకుల పాఠశాలను కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు న్యాయమైన భోజనం ఏ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తా ఉంది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచకుండా విద్యార్థులకు పది రూపాయలు లోపు ఒక పూట భోజనం ఏ విధంగా సాధ్యపడుతుందో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. ప్రస్తుతం విద్యా సంవత్సరం పరీక్షల సమయం దగ్గరకు వస్తున్న నేపథ్యంతో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలంటే ప్రత్యేకంగా శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమ హాస్టళ్లకు గురుకులాల కస్తూర్బా బాలికల పాఠశాలలకు అందించే పాలు గుడ్డు పండు చికెను టెండర్ల ద్వారా వస్తున్న నేపథ్యంతో పాడైన కుళ్ళిపోయిన కూరగాయలు తీసుకొచ్చి విద్యార్థులు అనారోగ్యం కావడానికి కారణమవుతున్నారు. తక్షణమే టెండర్ల పైన జిల్లా కలెక్టర్ స్థాయిలో నాణ్యమైన సరుకులు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టి జాగ్రత్తలు తీసుకుంటేనే జిల్లాలో గాని రాష్ట్రంలో గాని విద్యార్థులకు కాకుండా ఉంటుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన ఆలోచించి బకాయిలో ఉన్న పది నెలల మెస్ కాస్మోటిక్స్ చార్జీలను విడుదల చేసి పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ముందుకు పోయే విధంగా కృషి చేయాలని అన్నారు .ఈరోజు హాస్టల్లో తిన్న ప్రజాప్రతినిధులు ఈ సమస్యలను అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు.

## రేవంత్ రెడ్డి మరో కేసీఆర్

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి.**




**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 14 :** స్థానిక ఎన్నికల నల్గొండ జిల్లా ఇంచార్జ్ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దేవరకొండ నియోజకవర్గం శనివారం నాడు లో పర్యటించారు. చింతపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో పాల్గొన్న కట్టా సుధాకర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మరో కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని, ఏడాది నుండి కాంగ్రెస్ పార్టీ ఊదరగొడుతున్న ఫోన్ టాపింగ్ కేసులు, కాలేశ్వరం ప్రాజెక్టు అక్రమాలు, విద్యుత్ ఒప్పందాలలో జరిగిన అవకతవకలు, రోడ్ సీజ్ విషయం అక్రమంగా అనుమతులు ఇచ్చిన కార్ రేస్ కేస్, హైదరాబాద్ జరిగినప్పుడు బుధందా, ధరణి అక్రమాలు, జన్వాడ ఫామ్ హౌస్ కేసుల్లో ఒక్కటి కూడా ఇప్పటికీ నిరూపించలేక పోతున్నారు. పైగా కేసీఆర్ కుటుంబంపై ఈగ వాలనివ్వడం లేదు కేటీఆర్ భరితెగించి ముఖ్యమంత్రిని విమర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. కాంగ్రెస్ అధిష్టానం టికెట్లు అమ్ముకున్నట్టే కెసిఆర్ కుటుంబానికి అమ్ముడుపోయి ఉండాలి. కేసీఆర్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేసింది అని ప్రతి రోజు నోరు కొట్టుకుని మొత్తుకున్నా కాంగ్రెస్ పార్టీ ఏమి చేసింది.అధికారం కోసం అమలు కు సాధ్యం అవుతుందా కాదని ఆలోచించకుండా ఆరు హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచింది 6 గ్యారెంటి లు ఇప్పటికి దిక్కులేదు మూసి ప్రక్షాళన సుందరీకరణకు లక్ష 9 వేల కోట్లు ఎక్కడినుంచి తెచ్చి పెడతాడు దాని పూర్తి ప్రయోజనం ఏమిటంటే దానిపై ప్రభుత్వానికి ఇంతవరకు క్లారిటీ లేదు హైదరాబాద్ కబ్జా చేసిన రియల్టర్ల భరతం పాడుతా అని పట్టడం పక్కకు పెట్టు పేదవాళ్ల గుడిసెలు పీకి హైడ్రా అని డ్రామా చేశారు ఇప్పుడు హైడ్రా ఊసే లేదు తెలంగాణ రాష్ట్ర ప్రజలు అతి తక్కువ సమయంలోకాంగ్రెస్ పార్టీని చీదరించుకుంటున్నారు. ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని బూత్ కమిటీ పూర్తి చేసుకున్న పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్, ఓబిసి జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్ గౌడ్, రాపర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 14 :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం లోయపల్లి గ్రామం సలిగుట్ట తండాలో నూతనంగా నిర్మించిన సలిగుట్ట అభయ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కె.గురునాథ్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ జయమ్మ, మంచాల పిఎసిఎస్ చైర్మన్ వి.హనుమంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వి. రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,వెంకటేష్, జంగయ్య, శ్రీనివాస్ గౌడ్, జంగయ్య గౌడ్, దాసు, శివ శంకర్,రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు , ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 14 :** నూతనంగా నియమింపబడ్డ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై నూతన చైర్మన్ ,వైస్ చైర్మన్లతో పాటు పాలక సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్, పాలక సభ్యులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని ఎల్లప్పుడూ రైతుల శ్రేయస్సు కోసం పాటుపడుతుందని,ఏక కాలంలో 2లక్షల ఋణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు . కొత్తగా పదవులు పొందిన పాలకవర్గం ఇబ్రహీంపట్నం రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మార్కెట్ కమిటీ అభివృద్ధికి పాటు పడాలని కోరారు. పాలక మండలి సభ్యులు కూడా ప్రాతినిధ్యం రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర రోడ్ డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి,ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి, గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ చైర్మన్ చిలుక మధు సూదన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు , ప్రజాప్రతినిధులు , మార్కెట్ కమిటీ సిబ్బంది తో పాటు ఇబ్రహీంపట్నం ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఉప్పరగూడలో పిఎసిఎస్ సంఘం నిర్మించిన రైస్ మిల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 14 :** ఇబ్రహీంపట్నం ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారు నూతనంగా నిర్మించుకున్న 200 మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గోదాం మరియు 03- 04 టన్నుల ప్యాడి కెపాసిటీ రైస్ మిల్ ను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శనివారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, పిఎసిఎస్ చైర్మన్,ఎ. రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురు నాథ్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి, ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గంసభ్యులు,రాష్ట్ర నాయకులు జిల్లానాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడికి మెరుగైన విద్య తోపాటు కడుపునిండా భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 14 :** ఇబ్రహీంపట్నం నల్లకంచే గురుకుల పాఠశాలలో నూతన డైట్ చాట్, మెనూ బుక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.ఇబ్రహీంపట్నం పట్టణం లోగల నల్లకంచ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాఠశాలను సందర్శించి పాఠశాల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీల మెన్‌బుక్,చార్ట్ ను ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ..తిప్పలు పడి తెచ్చుకున్న రాష్ట్రం లో పదేళ్ళలో అభివృద్ధి శూన్యంఅని అన్నారు . గురుకులాల్లో విద్యార్థులకు కనీస వసతులు కొరవడినాయన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకులాల మీద విద్యార్థుల పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపారన్నారు. అందుకు నిదర్శనం 16 సంవత్సరాల తరువాత మళ్ళీ ఈరోజు ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచడమే అన్నారు. విద్యార్థులందరు కష్టపడి చదివి మంచి ఫలితాలతో ఇబ్రహీం పట్టణానికి మంచి పేరును సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఏఎస్ అధికారి శశాంక్ గోయల్ తోపాటు డీసీసీబీ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, మున్సిపల్ చైర్మన్ స్రవంతి,గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సుదన్ రెడ్డి,తోపాటు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు గురుకుల పాఠశాల సిబ్బంది. విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పలు గురుకులాలు,వసతి గృహాలను తనిఖీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి శాసనసభ న్యూస్ డిసెంబర్ 14 :** దేవరకొండ నియోజకవర్గం లో కొండమల్లేపల్లి మండలంలోని చెన్నారం గేట్ వద్ద ఉన్న ట్రైబల్ గురుకుల (బాలికల) పాఠశాలలో , దేవరకొండ మండల పరిధిలోని కొండభీమనపల్లి వద్ద ఉన్న బీసీ వెల్ఫేర్ (బాలుర)పాఠశాలలో ,దేవరకొండ మండల పరిధిలోని పెంచికల్ పహాడ్ లో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ (బాలికల) గురుకుల పాఠశాలలు ,హాస్టల్ లు తనిఖీ చేసి,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు 40%శాతం పెంచిన అనంతరం విద్యార్థులకు అందుతున్న బోజన మరియు ఇతర సౌకర్యాల గురించి విద్యార్థులతో నేరుగా మాట్లాడిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ గురుకుల హాస్టల్లో భోజనం సరిగ్గా పెడుతున్నారా,బోధన సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.క్రమశిక్షణ, అంకురిత సాధన లక్ష్యంతో చదువులు పూర్తి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చూట్టింది అని అన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా మరియు పాఠ్యేతర మౌలిక సదుపాయాలు అందించడంలో నిబద్ధతను చూపుతున్నాం అన్నారు. ప్రస్తుతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్లో మరింత నాణ్యమైన ఆహారాన్ని అందించడంతోపాటు మెరుగైన విద్య బోధనా అవకాశాలను పెంపొందించడానికి సర్కార్ ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే గారు అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి గారు విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించానే ఉద్దేశ్యంతో మెస్ కాస్మోటిక్ చార్జీలు 40% శాతానికి పెంచడం అదేవిధంగా సన్నబియ్యం అందించడం ద్వారా పిల్లలు హర్షిస్తున్నారని అన్నారు.ఆహార భద్రతను నిర్ధారించడానికి మరియు ఆహార కాలుష్యం మరియు ఆహార వల్ల కలిగే అనారోగ్యాలను నివారించడానికి సంస్థాగత యంత్రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం రాష్ట్ర స్థాయి మరియు సంస్థ స్థాయిలో ఆహార భద్రత కోసం టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసింది అన్నారు.పాఠశాల పరిసరాలను శుభ్రం చేయాలని అధికారులను సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో ప్రతి ఒక్కటి అమలు చేస్తూ, అప్పుల ఉబీలో ఉన్న రాష్ట్రాన్ని మెరుగు పడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు పేర్కొన్నారు.అనంతరం కొండమల్లేపల్లి మండలంలోని చెన్నారం గేట్ వద్ద ఉన్న ట్రైబల్ గురుకుల (బాలికల) పాఠశాల విద్యార్థులు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారు అని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం వారు ఎమ్మెల్యే గారిని కోరగా వెంటనే స్పందించి, బోర్ వెల్ వాహననికి పిలిచినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం వారు ఎమ్మెల్యే గారిని ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, కొండమల్లేపల్లి మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,మాజి వైస్ ఎంపీపీ కాసార్ల వేంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనూస్,యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, ఆర్డీవో రమణ రెడ్డి ,ఆర్ సి ఓ రాం నాయక్,ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి,విజేందర్ రెడ్డి, నాటరాజు, ఎంపిడిఓ బాలరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లింగం,మాజి ఎంపీటీసీ జగన్,లాలు నాయక్, మాజి సర్పంచులు రాములు నాయక్,సత్యం, భీమ్సింగ్, బాల్సింగ్,రాములు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్,యువ నాయకులు బాబు రామ్ నాయక్,ప్రిన్సిపాల్ లు శారధ, కళ్యాణి,విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యనిషి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి



**కొండమల్లేపల్లి శాసనసభ న్యూస్ డిసెంబర్ 14 :** శనివారం జరిగిన చింతపల్లి సాయిసుమంగళి గార్డెన్లో కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన వస్కుల శ్రీను.లక్ష్మమ్మ గార్ల మనవరాలు ఆదిరాల శ్రీకాంత్.అర్చనల కుమార్తె దివ్యనిషి మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన పసునూరి యుగంధర్ రెడ్డి మాజీ జెడ్పీటిసి, మాజీ ఉపసర్పంచ్ చుండూరు వెంకటేశ్వర్లు,మాజీ వార్డ్ మెంబర్ కోడిదాల వెంకటయ్య,వస్కులవెంకటేష్ తదితరులున్నారు.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 14 :** చింతపల్లి మండలం వెంకటం పేట (తీదేడు) గ్రామంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి ఇరుముడి మహోత్సవ కార్యక్రమం శనివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇరుముడి మహోత్సవంలో మునగాల అశోక చారి స్వామి, మునగాల లోకేష్ చారి, మర్ల కొండలు, అజయ్ యాదవ్, కొరిమి రాధ అయ్యప్ప స్వామి, ఇద్ధి రాములు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

